# ప్రజల మాట ప్రగతి బాట

# సిద్దిపేట నియోజకవర్గం



సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సుకు మద్దతు పత్రాన్ని అందజేస్తున్న రంగధాంపల్లి రెడ్డి సంఘం సభ్యులు

## అభివృద్ధి ప్రదాత హరీశ్‌రావుకే మా మద్దతు

- మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సుకు మద్దతు పత్రాన్ని అందజేసిన రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, కౌన్సిలర్ రేణుకాతిరుమల్‌రెడ్డి

సిద్దిపేట, నవంబర్ 5 : రంగధాంపల్లి అభివృద్ధికి కృషి చేసింది మంత్రి హరీశ్‌రావు అని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, కౌన్సిలర్ రేణుకాతిరుమల్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ మద్దతు హరీశ్‌రావుకే అంటూ సిద్దిపేట మున్సిపాలిటీ మూడో వార్డు రంగధాంపల్లి రెడ్డి కుల సంఘం సభ్యులు మద్దతు ప్రకటించారు. ఆదివారం మద్దతు పత్రాన్ని రాజనర్సుకు వంగ నాగిరెడ్డి, రేణుకాతిరుమల్‌రెడ్డి, ఐయిలయ్య యాదవ్ అందజేశారు. అనంతరం రాజనర్సు మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగు నీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతున్నదన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయ రంగంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయన్నారు. గత ప్రభుత్వాలు మండలానికి ఒకటి, రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాయని, నేడు సీఎం కేసీఆర్ పాలనలో ఊరికో ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్, మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ఓట్లు వేశామని తెలిపారు. ఈసారి మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర పై చిలుకు మెజార్టీ ఇచ్చేలా కృషిచేస్తామన్నారు.సిద్దిపేట మున్సిపాలిటీ మూడోవార్డు (రంగధాంపల్లి) సత్తాను చాటుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు వంగ దుర్గారెడ్డి, ముత్యాల కనకయ్య, వంగ అంజిరెడ్డి, నిమ్మ మధుసూదన్‌రెడ్డి, వంగ వెంకటరామ్‌రెడ్డి, నిమ్మ ప్రతాప్‌రెడ్డి, నిమ్మ కిష్టరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంరెడ్డి, దుర్గారెడ్డి (రేషన్) సాయిరెడ్డి, అంజిరెడ్డి, సంజీవరెడ్డి, ముత్యంరెడ్డి, నిమ్మ మహేందర్‌రెడ్డి, నిమ్మ సుధాకర్‌రెడ్డి, వంగ రాజిరెడ్డి, వంగ రాజశేఖర్‌రెడ్డి, చెప్యాల శ్రీకాంత్‌రెడ్డి, వంగ జైపాల్‌రెడ్డి, వంగ కనకారెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



పరుగులో పాల్గొన్న వారితో సీపీ శ్వేత

- ఆరోగ్య పరిరక్షణకు రన్నింగ్, వాకింగ్, యోగా, సైక్లింగ్, స్విమ్మింగ్ చేయాలి
- ఆక్సిజన్ పార్కులో 5కు రన్ పూర్తి
- సీపీ శ్వేత

సిద్దిపేట అర్బన్, నవంబర్ 5 : ఆరోగ్యమే మహాభాగ్యమని సీపీ శ్వేత అన్నారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అక్టోబర్ 1న ప్రారంభించిన తొలి పరుగు శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్న వారికి ఆదివారం ఆక్సిజన్ పార్కులో టీషర్టులు సీపీ అందజేశారు. రన్నర్స్‌తో కలిసి 5కే రన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యం ఎంతో విలువైందన్నారు. ఆరోగ్య పరిరక్షణకు రన్నింగ్, వాకింగ్, యోగా, సైక్లింగ్, స్విమ్మింగ్ చేయాలన్నారు. 70 ఏండ్ల వయస్సులో కూడా మారథాన్ పరుగు చేయగల శారీరక పటుత్వం సంపాదించారన్నారు. కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తుల బాపురెడ్డి, త్రీటౌన్ సీఐ భానుప్రకాశ్, వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పన్యాల రాజిరెడ్డి, ముత్యాల సురేందర్‌రెడ్డి, పాతూరి సుజాత, మాలతి, రమాదేవి, గీతా దేవి, సతీశ్ , కేవీఎన్ రెడ్డి, సునంద, లక్ష్మణ్, వనజ, అరుణ, జ్యోతిర్మయి, శ్రీనివాస్, రాంరెడ్డి పాల్గొన్నారు.



పెద్దలింగారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఇంద్రగూడెంలో ప్రగతి పుస్తకాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌ను గెలుపించుకోవాలి

- ప్రగతి పుస్తకాలు పంపిణీ
- కారుగుర్తుకు ఓటేయాలి
- గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

సిద్దిపేట రూరల్, నవంబర్ 5 : మరోసారి బీఆర్ఎస్‌ను గెలుపించుకోవాలని పెద్ద లింగారెడ్డిపల్లి సర్పంచ్ తౌటి ఉదయశ్రీతిరుపతి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ ప్రచార రథం గ్రామానికి చేరుకోగా ప్రచారం నిర్వహించారు. రాఘవాపూర్, ఇంద్రగూడెంలో బీఆర్ఎస్ ప్రచురించిన ప్రగతి పుస్తకాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. చేసిన పనులు చూసి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎర్వ రమేశ్, కంతుల స్వామి పాల్గొన్నారు.

## బాసంపల్లి శ్రీనివాసచార్యులుకు అవార్డు



అవార్డు అందుకుంటున్న బ్రహ్మ శ్రీబాసంపల్లి శ్రీనివాసాచార్యులు

సిద్దిపేట కమాన్, నవంబర్ 5 : పౌరోహిత్యంలో ఎనలేని సేవలందిస్తున్న బ్రహ్మ శ్రీబాసంపల్లి శ్రీనివాసాచార్యులుకు అవార్డు వరించింది. హైదరాబాద్‌లోని శ్రీపొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రాజు, రామంచ గ్రామానికి చెందిన బ్రహ్మ శ్రీబాసంపల్లి శ్రీనివాసాచార్యులు బంగారు నందితోపాటు జ్యోతిష్య పురోహిత కళా విశారద బిరుదు అందించి శాలువాతో సన్మానించారు. శ్రీనివాసచార్యులు సిద్దిపేట కాళ్ల కుంట్ల కాలనీలో దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులుగా కొనసాగుతున్నారు. అవార్డు రావడంపై కాలనీవాసులు అభినందనలు తెలిపారు. జ్యోతిషంలో వాస్తు పురోహిత శుభ కార్యక్రమాలు పేదలకు సేవ చేస్తూ మన్ననలు పొందినందుకు ఈ అవార్డు వరించింది.

### పోలింగ్ కేంద్రాలు తనిఖీ


సిద్దిపేట టౌన్, నవంబర్ 5 : సిద్దిపేట టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సిద్దిపేట ఆర్డీవో రమేశ్‌బాబు,ఏసీపీ సురేందర్ రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, టూ టౌన్ సీఐ రవికుమార్ ఉన్నారు.

### తోర్నాలలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

సిద్దిపేట రూరల్, నవంబర్ 5 : సిద్దిపేట రూరల్ మండలంలోని తోర్నాల గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని నాయకులు ప్రారంభించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇర్కోడు గ్రామానికి చెందిన నాయకుడు చిట్యాల సత్తయ్య, తోర్నాల సర్పంచ్ ఎల దేవయ్య, సిద్దిపేట రూరల్ మండల వైస్ ఎంపీపీ యాదగిరి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దండ్ల రమేశ్, బీఆర్ఎస్ రూరల్ మండల అధికార ప్రతినిధి అరవపల్లి గోపీనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## లక్షన్నర మెజార్టే లక్ష్యం

సిద్దిపేట టౌన్, నవంబర్ 5 : మంత్రి హరీశ్‌రావును లక్షన్నర మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా గులాబీ శ్రేణులు కధనరంగంలోకి దూకాయి. హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలుపిచుకుందామని కోరుతూ 20వ వార్డు కౌన్సిలర్ రియాజ్ ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటను అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన మంత్రిని గొప్ప మెజార్టీతో గెలుపించుకుందామన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సిద్దిపేట పట్టణంలోని 37 వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

### దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

సిద్దిపేట, నవంబర్ 5 : దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దామని దివ్యాంగుల సంక్షేమ నాయకులు దండు శంకర్, కట్కూరి యాదగిరి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ నెల 6న (నేడు) ఉద యం 9:30 గంటలకు పట్టణంలోని కొండా భూదేవి గార్డెన్‌లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమానికి మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రాష్ట్ర దివ్యాంగుల సహకారశాఖ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని దివ్యాంగులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో భూపతిరెడ్డి, బాలమణి, దబ్బేట యాదగిరి, జింక యాదగిరి, పిడిషెట్టి నారాయణ, మద్దెల నందం, కోటేశ్, కైలాశ్, యాకూబ్ పాల్గొన్నారు.

### ప్రజావాణి రద్దు

సిద్దిపేట కమాన్, నవంబర్ 5 : కలెక్టర్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు ముగిసే వరకు రద్దు చేసినట్లు చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, ఎవరూ కూడా కలెక్టర్‌కు రావొద్దని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.